డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

- ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ శంకరశర్మ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఈ నెల 17, 18, 19 తేదీల్లో కర్నూలులో నిర్వహించనున్న డివైఎఫ్ఐ రాష్ట్ర 15వ మహాసభను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ శంకర శర్మ పిలుపునిచ్చారు. కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన దేశంలో ఉన్నంత యువత ఎక్కడా లేరని, యువతను చైతన్య పరచి వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో ఐక్యం చేయడం చాలా అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్య ఉనికిని కాపాడుకోవాలని, కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా దేశం ఉండాలని అన్నారు. రాజకీయాల కోసం కొందరూ ఏ విభేదాలు సృష్టించబోతున్నారో యువత గుర్తించి తోటి వారికి ఉపయోగపడేలా తయారవ్వాలని కోరారు. యువత చైతన్యవంతులై హక్కుల గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి రామన్న మాట్లాడుతూ మహాసభ సందర్భంగా 17న ఉదయం సుందరయ్య కూడలి నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు, ఎంపి ఎఎ రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్ను భట్టాచార్య ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ఎంఎ గఫూర్ పాల్గొంటారని చెప్పారు. 18, 19 తేదీలలో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. యువత కోసం 2022 యూత్ పాలసీ ప్రకటించాలని మహాసభలో డిమాండ్ చేయనున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, 25 వేల పోస్టులలో మెగా డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి వై నగేష్, కోశాధికారి రాఘవేంద్ర పాల్గొన్నారు.

16 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

రైలులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 16 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ సతీష్‌కుమార్ నిందితుల వివరాలను బుధవారం మీడియాకు వివరించారు. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద నిఘా పెట్టారు. చక్రపాణి వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముంబైకి చెందిన విక్కి రాజేంద్రనాయడు, ఇ.అహ్మద్, లక్ష్మి బర్బుల్‌సు తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయని సిఐ తెలిపారు.

యువతను ఐక్యం చేసి పోరాటాలు

- యూత్ పాలసీ ప్రధాన తీర్మానంగా మహాసభ
- ప్రజాశక్తితో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి.రామన్న

'యువతను ఐక్యం చేసి పోరాటాలు సాగిస్తాం. నిరుద్యోగం, ఉపాధి కల్పన, యువత సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తాం. యూత్ పాలసీ ప్రధాన తీర్మానంగా డివైఎఫ్ఐ 15వ రాష్ట్ర మహాసభ సాగుతుంది.' అని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి.రామన్న పేర్కొన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు కర్నూలులో ఈ నెల 17, 18, 19 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో ప్రజాశక్తితో ఆయన ముఖాముఖి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

డివైఎఫ్ఐ ఆవిర్భావం గురించి చెప్పండి?

రామన్న : 1980 నవంబర్ 1, 2, 3 తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలోని లుధియానాలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఏర్పాటైంది. 42 వేల సభ్యత్వంతో ప్రారంభమైంది. అంతకు ముందు ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్) ఉండేది. 1982లో పంజాబ్ రాష్ట్రంలోని ఖలిస్తాన్ ఉద్యమంలో డివైఎఫ్ఐ వేర్పాటు వాదానికి వ్యతిరేకంగా బలంగా పోరాడింది. దాంతో 17 మంది డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులను ఉగ్రవాదులు చంపేశారు. మా దేశం ముక్కలైనా దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో పోరాటాలు సాగించింది. అప్పటి నుంచి యువతీయువకులను ఐక్యం చేస్తూ ముందుకు సాగుతూ దేశంలోనే అతి పెద్ద యువజన సంఘంగా అవతరించింది.

రాష్ట్రంలో డివైఎఫ్ఐ నిర్మాణం ఎలా ఉంది?

రామన్న : ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలో 20 జిల్లాల్లో పూర్తి స్థాయి జిల్లా కమిటీలున్నాయి. 6 చోట్ల కన్వీనింగ్ కమిటీలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 75వేల మంది సభ్యులున్నారు. గత మహాసభ నాటికి మండల, పట్టణ కమిటీలు కలిపి 84 ఉండగా ప్రస్తుతం 60 మండల కమిటీలు, 40 పట్టణ కమిటీలతో కలిపి మొత్తం 100 కమిటీలు ఉన్నాయి. గతంలో గ్రామ, వార్డు కమిటీలు 168 ఉండగా ఆ సంఖ్య 244కు చేరింది.

ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగం పరిస్థితి ఏంటి?

రామన్న : రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నియమించిన కమల్‌నాథన్ కమిటీ రిపోర్టు ప్రకారం 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో42 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. చంద్రబాబు అధికారంలో వున్నప్పుడు సాధికారత సర్వే నిర్వహించి 34 లక్షల మంది నిరుద్యోగులున్నట్లు లెక్కలు వేశారు. కానీ ఉద్యోగాలు మాత్రం ఇవ్వలేదు. నిరుద్యోగుల సంఖ్య నేటికి మరింత పెరిగింది. కొత్తగా పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు రోజు రోజుకు మూతపడుతున్నాయి. దీనికి కరోనా తోడై యువత పరిస్థితిని మరింత దయనీయంగా మార్చింది. మోదీ బాటలోనే జగన్ నడుస్తూ ప్రపంచంలోకెల్లా అత్యధిక నిరుద్యోగం వున్న దేశంగా భారత్‌ను నిలబెట్టారు. అధికారంలోకి వస్తే ఒకేసారి 2 లక్షల 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తానంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు.

గత మహాసభ నుంచి ఎలాంటి పోరాటాలు సాగించారు?

రామన్న : యువకుల సమస్యలు, నిరుద్యోగం మీద ప్రధానంగా పోరాటాలు నిర్వహించాం. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10వేల పోస్టులతో జాబ్ కేలండర్ విడుదల చేసిన సమయంలో తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపట్టాం. కేంద్రం అగ్నిపథ్ ప్రకటన చేసిన సమయంలోనూ వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేశాం.

ఇతర సేవా కార్యక్రమాలు ఏమైనా చేశారా?

రామన్న : విపత్తులు వచ్చిన ప్రతి సందర్భంలోనూ సేవా కార్యక్రమాలు నిర్వహించాం. కరోనా సమయంలో డివైఎఫ్ఐ కార్యకర్తలు ఐసోలేషన్ కేంద్రాలు, ఆస్పత్రుల్లో వాలంటీర్లుగా సేవలందించారు. యువతను ఐక్యం చేసేలా క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాం. రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేశాం.

మహాసభలో దేనిపై ప్రధానంగా చర్చించనున్నారు?

రామన్న : 2022 యూత్ పాలసీని రూపొందించాలని డిమాండ్ చేస్తూ మహాసభలో ప్రధానంగా తీర్మానం చేయనున్నాం. విద్య, వ్యవస్థాపకత, ఆవిష్కరణ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆటలు, వినోదం, సంఘసేవ, సామాజిక న్యాయం, దేశ రక్షణ, ఐక్యత, రాజకీయాల్లో ప్రోత్సాహం వంటివన్నీ ఉండేలా యూత్ పాలసీ ఉండాలని డిమాండ్ చేయనున్నాం. దాంతో పాటు నిరుద్యోగం, ఉపాధి కల్పన, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై మహాసభలో చర్చించనున్నాం. గత మహాసభ కర్తవ్యాలను సమీక్షించుకుని భవిష్యత్‌లో చేయాల్సిన పోరాటాలతో ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నాం.

కలుషిత ఆహారంతో విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి - పరవాడ (అనకాపల్లి)

విద్యార్థులు కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురైన ఘటన అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం బిసి బాలుర వసతి గృహంలో బుధవారం చోటు చేసుకుంది. విద్యార్థులు, డాక్టర్ తెలిపిన వివరాల ప్రకారం... 102 మంది విద్యార్థులు ఉంటున్న ఈ వసతి గృహంలో ఎప్పటిలాగే బుధవారం ఉదయం 95 మంది విద్యార్థులు ఇడ్లీ, కొబ్బరి చట్నీని టిఫిన్‌గా తీసుకున్నారు. తరువాత వారంతా స్కూలుకు వెళ్లారు. అక్కడ కొంతమంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పితో ఇబ్బంది పడ్డారు. ఆ విషయాన్ని ఉపాధ్యాయులు వార్డెన్ శివ అప్పారావుకు, పిహెచ్‌సి సిబ్బందికి తెలియజేశారు. పరవాడ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత్, ఆసుపత్రి సిబ్బంది అక్కడకు చేరుకుని ఇబ్బంది పడుతున్న 51 మందిని పరీక్షించి టాబ్లెట్లు, ఒఆర్ఎస్ అందించారు. దీంతో విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి తగ్గాయి. ఘటనపై విద్యార్థులను అడగ్గా చట్నీలో బొద్దింక, పేడ పురుగు వంటివి కనిపించాయని ఒకరిద్దరు చెప్పారు. ఆహారం కలుషితం కావడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని డాక్టర్ తెలిపారు. బాధిత విద్యార్థులను సిఐటియు జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు గొర్లి తరుణ్, పి చిన అప్పన్న పరామర్శించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-గుడిబండ

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీ సత్యసాయి జిల్లా గుడిబండ మండల పరిధిలోని కెఎన్ పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. కెఎన్ పల్లికి చెందిన దాసప్ప కుమారుడు మాధవరెడ్డి(39) తనకున్న నాలుగు ఎకరాల పొలంలో ఏడు బోర్లు వేశాడు. ఇందులో నీరు పడలేదు. పంటల సాగు, బోర్లు వేసేందుకు దాదాపు రూ.పది లక్షల వరకు అప్పులు చేశాడు. అధిక వర్షాలతో ఇటీవల సాగు చేసిన మొక్కజొన్న పంట కూడా చేతికందకుండా పోయింది.

దీంతో తీవ్ర మనోవేదనకులోనై మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మూడో రోజూ అదే తీరు

- అమరావతి మున్సిపాల్టీకి మరో 3 గ్రామాలు వ్యతిరేకం

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

అమరావతి మున్సిపాలిటిపై ప్రజాభిప్రాయ సేకరణకు మూడవ రోజు గ్రామసభల్లోనూ ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. వెంకట పాలెం, మందడం, ఐనవోలులో బుధవారం గ్రామసభలు జరిగాయి. తుళ్లూరు మండలంలోని 19 గ్రామాలు, మంగళగిరి మండలంలోని మూడు గ్రామాలు కలిపి 22 గ్రామాలతో అమరావతి మున్సిపాలిటి ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. వెంకటపాలెం105, మందడంలో 125, ఐనవోలులో 60 మంది పాల్గొన్న గ్రామసభల్లో ఏకగ్రీవంగా అమరావతి మున్సిపాల్టీకి వ్యతిరేకంగా చేతులెత్తారు. ఈ సందర్భంగా వెంకటపాలెంలో బెల్లంకొండ నరసింహారావు మాట్లాడుతూ ఒకవైపు రాజధానిప్రాంతాన్ని శ్మశానంతో పోలుస్తూ అధికార పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, మరోవైపు మున్సిపాల్టీ ఏర్పాటు అంటూ ప్రభుత్వం గ్రామసభలు నిర్వ హిస్తోందని విమర్శించారు. గ్రామస్తులు పులి ప్రభుదాస్, బెజవాడ రమేష్ బాబు మాట్లాడుతూ కార్పొరేషన్, మున్సిపా లిటి అంటూ రాజధాని అమరావతి స్థాయిని తగ్గించే ప్రయత్నాలు ఆమోదించబోమని అన్నారు. కోర్టు తీర్పులను సైతం లెక్కచేయకుండా మున్సిపాలిటితో ఉద్దరిస్తా మంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. మున్సిపాలిటి ఏర్పాటు పై ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్ర చేస్తున్న సమయంలో గ్రామసభలు నిర్వహించడం ఏంటని నిలదీశారు. రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేశాకే ఏదైనా చెయ్యండని, రకరకాల జిఒలు, సవరణలు తెచ్చి మమ్మల్ని ఇబ్బంది పెట్టవద్దని కోరారు. అమరావతి మున్సిపాలిటి పై ప్రజాభిప్రాయ సేకరణకు గురువారం నెక్కలు, అనంతవరం, వడ్డమాను, రాయపూడిలో గ్రామ సభలు నిర్వహిస్తామని ఎంపిడిఒ ఎ శ్రీనివాసరావు తెలిపారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-SrDME-WAT-235-2022

పని పేరు: వాల్తేరు డివిజన్ నందు సిక్ లైను డిపోలు వద్ద అన్‌లోడబులే BOXN గ్రూపు మైల్డ్ స్టీల్ బాడీ వ్యాగన్లు 1200 నెంబర్లు, BOXN గ్రూపు స్టెయిన్ లెస్ స్టీల్ బాడీ వ్యాగన్లు 500 నెంబర్లు మరియు BOBRN వ్యాగన్లు 300 నెంబర్లు యొక్క బాడీలు హెవీ రిపేరు 18 నెలలు కాలంపాటు నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹ 37,22,96,512.12, బిడ్ సెక్యూరిటీ (బయానా): ₹ 20,11,500/-, పని పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 30.09.2022న 1500 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానిదిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

PR-491/N/22-23

మహాపాదయాత్రకు విశేష స్పందన

మసీదులో ప్రార్థనల్లో దేవినేని, నక్కా, ఆలపాటి తదితరులు

- టిడిపి, వామపక్షాలు, జనసేన, ప్రజాసంఘాల ఘన స్వాగతం
- ఐతానగర్ వద్ద అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి- దుగ్గిరాల, తెనాలి (గుంటూరు జిల్లా)

అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ రాజధాని రైతులు చేపట్టిన మహాపాదయాత్ర మూడవ రోజు బుధవారం దుగ్గిరాల నుండి బయలుదేరి తెనాలి చేరింది. చింతలపూడి, నందివెలుగు మీదుగా కఠివరం, తెనాలికి చేరిన అమరావతి మహా పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. బెలూన్స్, పూలతో దారి పొడవునా పూలబాటగా మార్చేశారు. స్థానిక ప్రజలు ఇళ్లపై నుండి పూల వర్షం కురిపించారు. దుగ్గిరాల పోస్టాఫీసు వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు, ఎలిమెంటరీ స్కూల్ వద్ద ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహాలకు రైతులు నివాళులర్పించారు. పాతలాకుల జండా చెట్టు వద్ద కుల మతాలకు అతీతంగా ప్రార్థన నిర్వహించారు. ఈ పాదయాత్రలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. మధ్యాహ్నం భోజనానంతరం తెనాలి విస్సార్ కళాశాల నుంచి ఐతానగర్ మీదుగా తెనాలి పట్టణంలోకి వెళ్లాలని ప్రయత్నించిన పాదయాత్ర బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఐతానగర్ వైపు వెళ్లేందుకు అనుమతి లేదని ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే నివాసం ఉన్నందున రూట్ మ్యాప్ ప్రకారం వెళ్లడానికి వీల్లేదని పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలోకి రైతులను అనుమతించాలని ఐతానగర్ వాసులు కోరారు. అనుమతి లేదని చెప్పడంతో పాదయాత్ర బృందానికి, మహిళలకు పోలీసులతో వాగ్వివాదం జరిగింది. రోప్ సాయంతో మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సేపటికి బస్టాండ్ మీదుగా తిరిగి పాదయాత్ర కొనసాగించారు.

హజ్‌రోడ్డులోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాదయాత్రకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి పాలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, మహిళ కమిషన్ చైర్‌పర్సన్ మాజీ నన్నపనేని రాజకుమారి, దేవినేని ఉమామహేశ్వరరావు, టిడిపి మైనారిటి విభాగం నాయకులు నజీర్ అహ్మద్, రాజధాని జెఎసి సభ్యులు రాయపాటి శైలజ, పల్నాడు జిల్లా టిడిపి ఇన్‌చార్జి జివి ఆంజనేయులు, సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబుప్రసాద్, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి, ఎస్ఎఫ్ఐ, సిపిఐ, జనసేన, ఎఐఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వీరు కొంత దూరం పాదయాత్రలో పాల్గొన్నారు. తెనాలి విఎస్ఆర్ కళాశాల వరకు చేరిన పాదయాత్ర రాత్రికి పెదరావూరులో బస చేసింది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-22-2022
తేదీ. 08.09.2022

పని పేరు: బ్యాలన్స్ పనులు: (1) అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్-II/ వాల్తేరు వారి పరిధిలో SSE(W)/MPM/WAT సెక్షన్ నందు ELS & DLS వద్ద స్టాఫ్ క్యాంటిన్ రినోవేషన్ మరియు (2) నార్తు MPM కాలనీ వద్ద స్టాఫ్ క్వార్టర్స్ నందు RCC రూఫ్ లీకేజీలు నివారించుట మెరుగుపరచుట మరియు (3) అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్-II/ వాల్తేరు వారి పరిధిలో SSE(W)/VDPD/WAT సెక్షన్ నందు వడ్లపూడి వ్యాగన్ రిపేరు వర్క్‌షాప్ కాలనీ వద్ద టైపు-V క్వార్టర్ల వరండా కొరకు గేటు, M.S. గ్రిల్లు తోటి కాంపౌండ్ వాల్ కొరకు ప్రతిపాదన.

సుమారు పని విలువ: ₹ 67,79,208.65
బయాన: ₹ 1,35,600/-

పని పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 04.10.2022న 1330 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానిదిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-490/N/22-23

డిగ్రీ అడ్మిషన్లు ఎప్పుడు?

- కౌన్సెలింగ్ కోసం అభ్యర్థుల రిజిస్ట్రేషన్
- 1.40 లక్షల మంది దరఖాస్తు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్నారు. 50 రోజుల క్రితం డిగ్రీలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి ఇప్పటి వరకు కౌన్సెలింగ్‌ను పూర్తిచేయ లేదు. జులై 22న ఆన్‌లైన్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ కోసం ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యార్థుల రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల ప్రక్రియను పూర్తి చేసి ఆగస్టు 25 నుంచి తరగతులను ప్రారంభిస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇప్పటి వరకు కనీసం వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా పూర్తి చేయలేదు. కళాశాలల తనిఖీలు, గుర్తింపు మంజూరు చేయడం వల్ల కౌన్సెలింగ్, అడ్మిషన్ల ప్రక్రియ ఆలస్యమైందని ఉన్నత విద్యామండలి అధికారులు చెబుతున్నారు. కళాశాలలకు యూనివర్సిటీ గుర్తింపు కచ్చితంగా ఉండాలని, అలా అయితేనే కౌన్సెలింగ్‌కు అనుమతి ఉంటుందని ఉన్నత విద్యామండలి ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, గ్రంథాలయాలు, ఇతర సౌకర్యాలు వంటి అంశాలపై యూనివర్సిటీలు అనుబంధ కళాశాలల్లో తనిఖీలు నిర్వహించి గుర్తింపు అనుమతిచ్చాయి. కొన్ని కళాశాలల్లో లోపాలున్నా అనుమతులు ఎందుకు ఇచ్చారంటూ ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వర్సిటీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి తనిఖీలు చేయాలంటూ సుమారు 200 కళాశాలల జాబితాను విశ్వవిద్యాలయాలకు పంపించారు. ఇందులో 100 కళాశాలల్లో అనుమతులు నిలిపి వేసేందుకు వర్సిటీలు నివేదికలు ఇచ్చాయి. తనిఖీల్లో ఇంత వ్యత్యాసం ఎందుకొచ్చిందని యూనివర్సిటీ అధికారులపై ఉన్నత విద్య అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం

అడ్మిషన్ల ప్రక్రియ ఆలస్యమవడంతో డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య ఈ ఏడాది బాగా తగ్గే అవకాశం ఉంది. రాష్ట్రంలో సుమారు 1300 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. 2020-21లో 4,95,956 సీట్లకు గానూ 2,60,103 సీట్లు భర్తీ అయ్యాయి. 2021-22 విద్యా సంవత్సరంలో 3.65 సీట్లకు 2.48 లక్షల సీట్లు భర్తీ అయ్యాయి. ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్ల కోసం కేవలం 1.40 లక్షల మంది విద్యార్థులే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇఎపిసెట్‌లో అర్హత మార్కులు తగ్గించడం వల్ల విద్యార్థులు ఇంజినీరింగ్ వైపు వెళ్తున్నారని ఉన్నత విద్యామండలి అధికారులు చెబుతున్నారు. అందువల్లే ఇఎపిసెట్‌కు గతేడాది కంటే ఈ ఏడాది విద్యార్థులు పెరిగారని అంటున్నారు. గతేడాది 90 వేల మంది ఇంజినీరింగ్ విద్యకు దరఖాస్తు చేసుకుంటే, ఈ ఏడాది 1.04 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని చెబుతున్నారు.

టివి9 రజనీకాంత్‌కు మాతృ వియోగం

ప్రజాశక్తి-గుంటూరు

టివి9 మేనేజింగ్ ఎడిటర్ వి రజనీకాంత్ తల్లి, సిఐటియు మాజీ జిల్లా నాయకులు, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి రాష్ట్ర నాయకులు వి సాంబశివరావు సతీమణి వెల్లలచెరువు బిక్షాలమ్మ (68) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మంగళవారం రాత్రి మృతి చెందారు. గుంటూరు టెలికం నగర్‌లోని వారి స్వగృహంలో బుధవారం ఆమె భౌతికకాయాన్ని పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు సందర్శించి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కొరిటపాడులోని వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పోలీసు శాఖ
ఇ-వేలం నోటిఫికేషన్

ఆర్‌సి నం.ఎస్2/156/ఎపి/ఓసిటిఓ/2017-22, తేది: 13.09.2022.
ఆంధ్రప్రదేశ్, ఆక్టోపస్ పోలీసు శాఖ కోసం ఖండించబడిన/సర్వీస్‌లేని వివిధ అంశముల అమ్మకం/పారవేయడం కోసం ఇ-వేలం పోర్టల్ ద్వారా బిడ్స్ ఆహ్వానించబడుతున్నాయి. ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ ఐ.ఇ. https://konugolu.ap.gov.in లో 15.09.2022 నుండి 28.09.2022 వరకు.

సం/- ఎడిడిఐ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆపరేషన్స్ (ఆక్టోపస్), ఎపి, మంగళగిరి.

DIPRNo:5917/CL/ADVT/1/1/2021-22

NOTICE OF CHANGE OF OFFICE ADDRESS
MAGMA HDI GENERAL INSURANCE COMPANY LIMITED
IRDAI Registration No. 149 dated 22nd May, 2012
Registered Office : Development House, 24 Park Street, Kolkata - 700 016
CIN : U66000WB2009PLC136327, Website : www.magmahdi.com

All our customers / policyholders and public at large are hereby informed that our following branch in **Vijayawada (Andhra Pradesh)** will be shifted from its present address to the new address given hereunder. We can be contacted at our new address after 2 months from the date of this publication. We regret the inconvenience caused.

PRESENT ADDRESS	NEW ADDRESS
4th Floor, Survey No. 134/3, Plot No. 16, Teachers Colony, Gurunanak Road, Vijayawada, Krishna, Andhra Pradesh - 520008.	Unit No. 125, 1st Floor, Sir Vidhyanailayam, Fun Time Club Road, Teachers Colony, Door No. 59 A-17/2-6A, Vijayawada, Andhra Pradesh - 520010.

Reach us on 1800 266 3202 (Toll-Free) or email at customercare@magma-hdi.co.in

బ్యాంక్ ఆఫ్ బరోడా | తెనాలి బ్రాంచ్ గుంటూరు జిల్లా

బంగారు సగల వేలం ప్రకటన

దిగువ పేర్కొనబడిన ఖాతాదారుకు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయని కారణంగా బకాయి వసూలు నిమిత్తం బ్యాంక్ నిబంధనలు ప్రకారం **ది.22-09-2022, గురువారం, సా॥ 04.00 గం॥లకు** ఖాతాదారు ఋణం పొందిన **బ్యాంక్ శాఖ ఆవరణములో వేలం వేసి మా బాకీని** చెల్లించు కొందుమని ఈప్రకటన ద్వారా తెలియ పరచడమైనది. వేలంలో పాల్గొనదలచిన వారు **తేది.21-09-2022, సాయంత్రం గం.04-00 లలోపు